భారతి — సాహిత్య విజ్ఞాన వేదిక

ఆంధ్ర మాఘము

శ్రీ ఇందగంటి హనుమచ్ఛాస్త్రి

అనగ లాకావ ముసేరు శిశుపాలవధము. శిశు పాల వధోరములో కవిసేతే కావ నాను ముంబట సంస్కృతసాహిత్యములో రెండు కావ ములకు తట్టుండెనుంది. ఒకటి భారవి.(కిరాతార్జునీయము) రెండవది మాఘము(శిశుపాలవధము)

నిజమునకు—భారవి ఒకవడిలోనే మాఘ రచన మంతయు సాగినది. అంతయేకాక— గ్రంథనామముకూడ తదనుకరణముగానే యుండుట గూహింపని ఒక వింత

'మాఘే మేఘే గతం వయః' అని సుప్రసిద్ధకావ్యాభ్యాత మల్లినాథు డన్నాడని ఒక 'వదంతి'.ఈ గ్రంథము వ్యాఖ్యానించుటకే ఇట్లుండ వలసియుండదుగ అనువాదము చేయుట ఎంత కష్టతరమో వూహింపవలసి నదే. సంస్కృత షట్కావ ములలో నిండు జీవములతో తెలుగులోనికి వచ్చి ప్రతిటి బట్ట కట్టినది—శ్రీనాథుని నైషధమొకటే మరి యొకటి కన్పింపదు. మేఘదూతమునకు నవు లు చేసిన ఆంధ్రానువాదములలో ఒకటి రెండు 'ఘన్వా'లేదనిపించును.

నేడు మాఘుని శిశుపాల వధమునకు సమర్థముగ చేసిన ఆంధ్రానువాద మొకటి నా యెదుటకి వచ్చినది. తెలుగు మాఘమునగనే సంస్కృత మాఘములోని కొన్ని ప్రసిద్ధశ్లోకములు జ్ఞాపకమువచ్చి వానికి ఇం దనువాద మెట్లున్నదో అను కుతూహలమున ఒండు రెండు పద్యములు చదివితిని. నిరాఘాటమైన రచనా సిద్ధికిని, ధారా శుద్ధికిని అబ్బురపడితిని. శ్రీనాథుని అనువాదముతరువాత ఇంత ప్రౌఢ సుందరమైన రచనను చదువలే దనిపించింది. అప్పుడు ఇంత చక్కని చిక్కని రచన చేసిన కవి ఎవరు? అను ప్రశ్నము సహజముగా ఉదలుంచక మానదు గదా!

ఈ మాఘానువాదము చేసినది, శ్రీ గోపీనాథస్వాము వేంకటకవి. ఈయన వేంకటగిరిప్రభువయిన వెలుగోటి శ్రీరాజ గోపాల కృష్ణ యాచేంద్ర రాజబహదర్‌గారి ఆస్థానకవి. ఈ అనువాదము పై ప్రభువున కంకితముగా 1887 లో వావిళ్ల రామస్వామిశాస్త్రులవారి ఆది సరస్వతి నిలయ ముద్రాక్షరశాల యందు ముద్రింపబడినది.

శ్రీ. వేంకటకవిగారి గోపీనాథ రామాయణము ఉన్న తెలుగు రామాయణములలో ఎన్నిక గన్నదని అందరికిని తెలిసిన విషయమే. కాని ఈ మాఘానువాదమునకు రాజలసంతప్రసిద్ధి రాకపోటట ఆశ్చర్యకరము. ఈయన రామాయణ మాఘములన్నే కాక బ్రహ్మవైవర్తములోని శ్రీకృష్ణజన్మఖండమును, భగవద్గీతను కూడ తెనిగించెను.

ఈ గోపీనాథుడు అనువాద కర్తయేయయు ను శ్రీనాథునివలె తన రచనల కన్నిటికిని స్వతంత్ర కావ్య ప్రతిపత్తిని కల్పించిన ఘనుడు. సరళమై అద్భుతప్రవాహమువంటి వాల్మీకి రామాయణమును తెలిగించుట ఒక యెత్తు. అదు గడుగున పాండిత్య సౌందర్యము నొకటించు మాఘమును తెనిగించుట వేరొక యెత్తు.

ఈయన 19 శతాబ్దికి చెందిన ఆధునిక కవియే ఐనను నవుర ఆంధ్రకవులసరి తు. ఆ కోవకు సెలుగులాడక పూర్వాంధ్రకవుల గడుసు పోకడలను పట్టుకొనెను.వారి వలెనే ఈయనయు మూలకవి అక్షరముల కొరకు మూలక అతని అంతర్యములోనికితొంగి చూచెను. మూలములో లేదుగదా యనియుండే హింసక కథాంశముల నటువంటివిసరిపోట స్వతంత్రముగ వచనము వ్రాసెను. వచనము వ్రాసినను చాలు అనిపించిన చోట కొన్ని శ్లోకములకు వచనమే వ్రాసెను. ఇట్లు ఈ కవి మాఘాంధ్రీకరణము స్వతంత్రమై స్వరసమై సర్వదయ ప్రీతి పాత్రమయి కాదగియున్నది.

ఈ ఆంధ్రమాఘము తెలుగనగానే అందలి పద్యములు వేరొక అనువాదము అనిపింపక కవి హృదయమునుండి స్వదుముగ దూసికొని వచ్చినట్లుండి తొలుదొల్త పాటకునితమవైపు త్రిప్పుకొనును. ఈ శ్లోకానువాదము చూడుడు—.

"దధాన మంభోరుహ మేకరద్యుతేః
జటాః శరచ్చంద్ర మరీచి లోచనమ్
విపక్ష పింగా మ్రుహినస్థ శీకరుహో
ధరా ధరేంద్రం ప్రవతీతతి రివ" మా.1—5

ఈ శ్లోకార్థ మిది—పద్మకింజల్కముల వంటి జడలను ధరించి శరచ్చంద్ర కాంతతో కూడిన నారదుడు, హిమప్రదేశమున పుట్టి పండి పచ్చనైన తీగలను ధరించిన హిమవంతుని వలె నున్నాడు. దీనికి ఈయన అనువాదము.

"శరదిందూన్నవయాళుడై మిపుల
రంజత్కింజల్క కింజల్కపుం
జరుచి స్ఫీత జటాచ్ఛటాకలిత
భాస్వన్మౌళియై మవుని శీ
కరు డౌప్పెన్ తుహినస్థ శీకరుహ
విపక్ష స్వర్ణశ్రుతా మనో
హార వల్లీప్రతీతియుతోన్నత
తుషారాద్రిన్ విడంబించుచున్"
(ఆం. మా. 65.)

మూలములోని నారదుని బొమ్మను తెలుగులోకి ఎంత సొగసుగ తెచ్చెనో కవితారసజ్ఞులు గ్రహింపగలరు. 'అంభోరుహ కేసరద్యుతిః 'అను మాటలకున్ను 'జటాః ధధాన'అను మాటలకును 'విపక్ష పింగాః 'అను మాటలకును ఇందలి అనువాదపు టొడుపురూపిన ఈతని రచనా రీతి అవగతము కాగలదు.

సంస్కృత భాషను తీసికొని తెలుగులో మొలిచినట్లు—తెలుగుకవిదే అన్నట్లు పద్యము ప్రాయుట తిక్కన సోమ్మా, ఆ నేర్పు కాజాన పద్యములందు కలుగొందుము.

"విధాయ వైరం సామర్థ్య నరోఽ
రో యది ఉదాసతే
ప్రష్టి ప్పేదర్థిషం కష్టే శిరసే
తేఽభి మారుతమ్" (2—42)

అరి కృపవృతి జేసి మదిన్
మరచియుపేక్షించినట్లి మనుజుఁడు పొడఁజి
చ్చురక నిడి గాలి కెదురుగ
వెరవక నిద్రించువాని విధమునుఁ గాదే" (1—153)

భావము మాఘునిదే కానిండు. దానిని తీసికొని స్వంతముగ మలచి ఏ పూర్వకవి సద్యముపంటి పద్యము ప్రాయుటకి నన్న అట్టిది ఈయన హేలగా ప్రాయగలడు.

మాఘుని భావము —

మిగతా 8 వ పేజీలో



ఒకరికొకరు

భక్తులపాలిటి ఆపద్బాంధవుడు తిరుమలేశుని లీలలు

శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్

క్రొన్నినంవత్సరాల క్రితంజరిగిన సంఘటనయిది. అప్పట్లో నేను పిత్తూరులో లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాను. తిరుమల ఆలయంలో గరుడోత్సవం జరుగుతున్నరోజున నేను, నలుగురుస్నేహితులతో కలిసి, ఆ ఉత్సవాన్ని దర్శించడానికి చిత్తూరు నుంచి తిరుపతికి టాక్సీలో వెళ్ళాము.

కొండవద్ద చంద్రగిరివైపున కారు ఆపుకొని కాలినడకను పైకివెళ్ళాము. ఊరేగింపు జరుగుతూవుండగా ఏడుకొండలవాని దర్శించుకున్నాము. మరునాటి ఉదయం కొండమీంచి క్రిందకుదిగి కారులో చిత్తూరుకు బయలుదేరాము.

ఆకస్మాత్తుగా పదిపదకొండేళ్ల బాలుడు రోడ్డునూదకువచ్చి, మధ్యగా నిలబడి కారు ఆపవలసిరదిగా చేతులు ఊపుతూ సంజ్ఞచేశాడు. డ్రైవరు ఆ కుర్రవానిని ప్రక్కకుతప్పుకోమని హెచ్చరికగా కారు హారన్ నొక్కాడు. ఎన్నిసార్లు హారన్ నొక్కినా ఆ పిల్లవాడు అలా అడ్డంగా నిలబడే వున్నాడుకాని కదలలేదు.

రోడ్డు ఇరుకుగావుండడంవల్ల ఆబాలునికి కుడివైపునుంచిగాని, ఎడమవైపు నుంచిగాని కారునుపోనిచ్చేసిలు లేకపోయింది. అందువల్ల కారుమెల్లగా నడుపుతూ డ్రైవర్ ఆ కుర్రవానికి ఒకటిరెండు గజాలదూరంలో నిలిపివేశాడు.

ఈ ఆకతాయితనానికి కాకుచాలాకోపం వచ్చింది. అప్పుడు ఆ పిల్లవాడు చిరునవ్వులో మా కారు కుడివైపుగావచ్చి, ముందు చక్రంవంకచూస్తూ, మేము అతణ్ణిపట్టుకోవాలని అనుకొంటూవుండగానే ప్రక్కనేవున్న అడవిలోనికి మాయమైనాడు.

మా కారుమళ్లీ బయలుదేరిందో లేదో అంతలోనే కుడివైపు ముందుచక్రం యాక్సిల్‌నుంచి ఊడి సుమారు పదిగజాల దూరంలో పడింది. మేము కారునుంచి క్రిందికి దిగిచూస్తే టాక్సీ యాక్సిల్ పూర్తిగా అరిగిపోయి, చక్రం యాక్సిల్ నుంచి విరిగిజయటపడివుంది. కారు కొన్ని గజాలదూరం ముందుకు వెళ్లివుంటే చాలా శీఘ్రమైన ప్రమాదం సంభవించివుండేది. అటువంటి ప్రమాదం జరగనప్పుడని మేమతెలుసుకొనే అవకాశంకూడాలేదు.

ఆ బాలునికోసం వెదకినాముగాని కనిపించలేదు. ఆ సమయంలో కారు మెల్లగానేనడుస్తున్నందునయాక్సిల్ విరిగిపోవడం సేసవని కూడాలేదు. అంతకుముందే అది అరిగిపోయిన సంగతిని మేము గమనించలేదు.

మహాప్రమాదంనుంచి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆ బాలుని రూపంలో అవిధంగా వచ్చి మమ్ము కాపాడాడనడానికి సందేహం లేదు. తన్మభక్తులను సర్వకాల సర్వావస్థలలోను రక్షించే ఆపద్బాంధవుడాయన. ఆయన లీలలు అనంతం."

స్వరాజ్యంలో హక్కుల ప్రసక్తిలేదు

అరిహంస ధర్మ ప్రతిపాదిత స్వరాజ్యంలో పౌరులకువారికిగలహక్కులజరిగ్రహించుట్కుర లేదు. తమ విధులేవో, కర్తవ్య మేమిటో తెలుసుకోవడం మాత్రం చాలా ముఖ్యం. హక్కు లేని విధి ఉంటా ఏదీలేదు. కర్తవ్య పరిపాలనంవల్ల,విధినిర్వహణంవల్ల ఏహక్కులు సంక్రమిస్తవో అవే నిజమైన హక్కులు.కనుక తమదేశానికి లేకరాజ్యానికోసమనెయ్యడంవల్లనే నిజమైన పౌరహక్కులుసంక్రమిస్తవి. తమకు లభించిన హక్కులను అట్టి నల్పారులే సక్రమంగా వినియోగించుకొనగలరు.

తమ విధులను సక్రమంగా నిర్వహించడం ద్వారా యెవరు హక్కులను సంపాదించుకుంటారో, అట్టివారు ఆ హక్కులను సమాజ సేవకే వినియోగిస్తారు. స్వార్థప్రయోజనం ఎన్నడూ వినియోగించరు. స్వరాజ్యమంటే ఆ రాజ్యంలో ప్రతి పౌరుని స్వపరిపాలనా లబ్ధ సమూహారమని అర్థం. వ్యష్ట్యగా వ్యక్తులు పౌరులుగా తమకుగల విధులను సవ్యంగా నిర్వహించినప్పుడు మాత్రమే మనం ఆశించిన స్వరాజ్యంఅవతరిస్తుంది. అట్టి స్వరాజ్యంలో, సమాజంలో ఎవరూ తమ హక్కుల సంగతి ఆలోచించరు. పట్టించుకోరు. అవసరమైనప్పుడు వాటంతట అవే వస్తవి. విధిని సమర్థవంతంగా నిర్వహించునిమిత్తమేమాత్రమే అవి లభిస్తవి.

సుమ్మగా చేసిన కర్తవ్య పరిపాలన వల్ల సూత్రమేహక్కైనా లభిస్తుంది. ప్రపంచ పౌరులుగా మన విధిని నిర్వహించ గలగడం సైనదేనేవించడానికి మనకుగల హక్కుకూడా ఆధారపడి ఉంటుంది. ఈమౌలిక దృష్టిలో చూచినప్పుడు స్త్రీ పురుషులు తమవిధులను నిర్వహించడం వలనులభం. ఏ విధినిర్వహణం వల్ల ఏ హక్కు సంక్రమిస్తుందో కూడా తెల్పాలి. మిగిలిన హక్కులేవీ హక్కులు కావే

(మిగతా 6 వ పేజీలో)

ఆంధ్రుల ఉద్ధరణకై నిఖిలాంధ్ర మహాసభ

శ్రీ గుమ్మడిదల వెంకట సుబ్బారావు

ఆంధ్రోద్యమ ఆరంభదశలో 1913 సంవత్సరములో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్రమహాసభలో, అధ్యక్షత వహించిన శ్రీ బయ్యాన్నగారింపోశ్వరశర్మగారు ఉద్యమ స్వరూపము గుర్తించి ఉటుల నుడివిరి.

ఉద్యమ సంకల్పం

"ఇండియా, బర్మా మున్నగు భూభాగము లందు నివసించుచు (అరోజులలో బర్మా 'భారత సామ్రాజ్యములో" సంతర్భాగముగ నుండెడిది) రెండుకోట్ల యిరవై లక్షలు జనభాగ ఆంధ్ర జాతీయులమెల్లర మిచ్చట నేడు సమావేశమైనాము. దేశమునందలి యితరజాతీయులలో పోల్చి చూచిన, మనమే స్థితిలో నుంటిమా గ్రహింపుటయే మన ప్రస్తుత కర్తవ్యము.మనలోని లోపాలోపములు వాంఛలు అవసరములు, ఆశయములను, ఆశలను — గుర్తించుకొని మన నైజాన్నిక, నైతిక, భౌతికాభ్యుదయమునకును, మనలో మనం ఐక్యత, సామరస్యములను పెంపొందించుకొనుటకును మనలోగల సాంఘిక లోపములను సవరించుకొని, భాషాభివృద్ధికిగల ఆటంకములను తొలగించుకొని, శ్రేయోదాయకమగు అన్ని జీవితరంగములందును ప్రగతిని సాధించుటకు వలయు లక్షణ మార్గముల నిప్పుడు మన మన్వేషించ లసియున్నది. ఇందుకై 1. సామరస్యము, 2. ఐక్యత, 3. ప్రగతి, లనా మూడును మన మంత్ర రాజములు. మన యోచనలు, మాటలు, క్రియలు, శాశ్వత సత్యము ఋజువర్తనములపై నాధారపడి— యుండవలెను కాని తాత్కాలిక ప్రయోజనముల నుద్దేశించి యుండరాదు. మన యుద్యమము గ్రామ్యమగు నెట్టి నీతికిని నిలబడక, హైజ్యుస్టిస్టుగల పార్టీకార్యమును కాదు. 220 లక్షల జనాభా గలిగి, అనేకవిధముల ఆర్థిక సంబంధములు గలిగి మహోజ్జ్వలమైన పూర్వ చరిత్ర, ప్రేమాతి ప్రియమగు నొక మాతృభాషగలవారికి సంబంధించినది—మన యుద్యమము. పురాతనము, పవిత్రమునగు సంస్కృత భాషకు అనుగుణ పుత్రికయై, విస్తృతమును, శ్రావ్యమును, శక్తి వంతమునై, ప్రాగ్రసంచయమునంతకును "ఇటాలియన్" అని ప్రఖ్యాతి బడసిన భాష— మన ఆంధ్రభాష" అని శ్రీ శర్మగారు ప్రస్తుతమునే వక్కాణించి యుండిరి. అట్టి ఆంధ్రుల అభ్యున్నతికై అనాడు శ్రీ దేశభక్త, శ్రీ శర్మ, శ్రీ ఉన్నవ మున్నగు మహనీయులు శ్రమపడి "ఆంధ్ర మహాజనసభ" తమ్మపరి, శ్రీ ప్రకాశరెడ్డి, శ్రీ హూడపాటి, శ్రీ కొండా రంగారెడ్డి ప్రభృతులు హైదరాబాద్‌లో స్థాపించిన తెలంగాణా ఆంధ్ర మహాసభయు ఆంధ్రజాతిపరంపరకు ఇష్టదైవతములుగ నెలసినవి. గంగాయమునలనెలో యా రెండును మన యుద్యమమును తమ శ్వాసుపోసుకు చేసెంచి, పోషించిన పుణ్యదీ ర్థములు. తమ్మపరి యా రెండును దాదాపు కలిసిపోయి ఒకే ప్రవాహమునా రూపొంది, ది 1.11.56 తేదిన యిట్టుగు "ఆంధ్రప్రదేశము"ను అవిర్భవింపజేయుటకై తోడ్పడినవి. ఇటీవల ఉభయ పక్షములలో కొన్ని భేదభావములు, కలహ హేతువులు, అంకురించి అందరకు కొంత వరకు పరుల యెడుకు నష్టంకలిగి, కొన్ని దుష్పరిణామములను కష్టనష్టములను యెదుర్కొని, తుదకు "తెలంగాణాబంధ్" ను గూడా అనుభవించితిమి. ఈ ముప్పుగు దుర్ఘటనలకు గల కారణములగురించి కాని, వీనికి బాధ్యులెవరు ? వారిని శిక్షించుటెట్లు? అను విషయములగూర్చి గాని, లేదా పుణ్యఉగాది సమయమున ప్రస్తావింపదలచ లేదు. ఆంధ్రమహాసభకు ప్రథమాధ్యక్షుడును, సత్పురుషుడునైన శ్రీ బయ్యా నరసింహేశ్వర శర్మగారు తమ ప్రథమోపన్యాసమునందే, ఉద్యమ సంకల్పబలమునకు నిదర్శనమగు నొక సంఘటనను ఉదాహరించి యున్నారు. ఆ సంఘటన ఎంతవరకు మనము త్రికరణ శుద్ధిగా ఆచరించుచున్నాము? ఎంతవరకు మన ప్రవర్తన లోపభూయిష్ట మయ్యెను? కలిగిన లోపములను సవరించుకొనుట యెట్లు? శ్రీ శర్మగారు ఆదిలో తాంచిన ఆవశ్యకసవరణము—ఐక్యత—ప్రగతి—అను మంత్రత్రయము యిరవైనను మనము తు—చ—తప్పకుండా పఠించుటెట్లు? సాధించుటెట్లు? అను విషయమై మాత్రమే నా సోదరాంధ్రులెల్లరకు వారెచ్చటెచ్చటనున్నను ఉద్దేశించి యీ వ్యాసము వ్రాయబూనితిని.

గతసాలున ది 27 ఫిబ్రవరి "ఆంధ్రప్రభలో" 'శ్రీ జయసూర్య' (కొప్పూరు) అను నాయన "తెలుగు ప్రజల అభ్యున్నతికై ప్రత్యేక సంస్థ అవశ్యకత" అను పేరిట ఒకలేఖ ప్రచురించిరి. ఆ వ్యాసములో నారిట్లావ్రాసిరి. "మన రాష్ట్ర అభ్యున్నతికి తెలుగు ప్రజల సంస్కృతి, నాగరికతల సముద్ధరింపజేయగల సంస్థ గాని ఉద్యమం గాని మన రాష్ట్రంలో యింతవరకు లేక పోవడం గమనార్హం. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న పార్టీలు ఆంధ్రత్వాన్ని నిర్లక్ష్యం చేస్తూ, మాతృభాషను కూడా మరిచి, కేవలం వోట్ల కోసం మాత్రం ప్రజలను ఆశ్రయించేవిగా ఉన్నవి. ఈపార్టీల నాయకులకు పదవులేగాని ప్రజల సుఖదుఃఖాలు ముఖ్యం కానట్లు కనిపిస్తున్నవి. "ఈదుస్థితిని తొలగించుటకై" ప్రత్యేకంగా తెలుగు ప్రజలకోసం సుశిక్షితమైన పేధావంతుల నాయకత్వంలో కేవలం రాష్ట్ర శ్రేయస్సుమాత్రం దృష్టిలోనుంచుకొని, కృషిచేయగల సుస్థిర ఆశయములతో మన సంస్కృతి నాగరకత భాష దౌన్నత్యాలను వికసింపజేయగల ఒక విశిష్ట ఉద్యమం ఆరంభం కావాలనిన్నీ అనాడే మన రాష్ట్రానికి నవోదయం" అనిన్నీ-శ్రీ "జయసూర్య" నివచించిరి. అప్పుడు ఆ పిల్లవాడు చిరునవ్వులో మా కారు కుడివైపుగావచ్చి, ముందు చక్రంవంకచూస్తూ, మేము అతణ్ణిపట్టుకోవాలని అనుకొంటూవుండగానే ప్రక్కనేవున్న అడవిలోనికి మాయమైనాడు.

మా కారుమళ్లీ బయలుదేరిందో లేదో అంతలోనే కుడివైపు ముందుచక్రం యాక్సిల్‌నుంచి ఊడి సుమారు పదిగజాల దూరంలో పడింది. మేము కారునుంచి క్రిందికి దిగిచూస్తే టాక్సీ యాక్సిల్ పూర్తిగా అరిగిపోయి, చక్రం యాక్సిల్ నుంచి విరిగిజయటపడివుంది. కారు కొన్ని గజాలదూరం ముందుకు వెళ్లివుంటే చాలా శీఘ్రమైన ప్రమాదం సంభవించివుండేది. అటువంటి ప్రమాదం జరగనప్పుడని మేమతెలుసుకొనే అవకాశంకూడాలేదు.

ఆ బాలునికోసం వెదకినాముగాని కనిపించలేదు. ఆ సమయంలో కారు మెల్లగానేనడుస్తున్నందునయాక్సిల్ విరిగిపోవడం సేసవని కూడాలేదు. అంతకుముందే అది అరిగిపోయిన సంగతిని మేము గమనించలేదు.

మహాప్రమాదంనుంచి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆ బాలుని రూపంలో అవిధంగా వచ్చి మమ్ము కాపాడాడనడానికి సందేహం లేదు. తన్మభక్తులను సర్వకాల సర్వావస్థలలోను రక్షించే ఆపద్బాంధవుడాయన. ఆయన లీలలు అనంతం."

ఆంధ్ర మహాసభ

శ్రీ మతి కనుపర్తి పరలక్ష్మమ్మ

ఎంత అక్రమమైన కృత్యము ! రైళ్లు, ఆపివేస్తే, బస్సులు తగలబెట్టితే ఆస్తులు నష్టపరిస్తే, మనుష్యులు చనిపోతే అసక్తు సేవరికి? ఆ నష్టపడినవా రెవ్వరు? ఆ అసువులు కోల్పోయినవా రెవరు? మనవారు గదా? వారి తలిదండ్రుల దుఃఖము మన దుఃఖముగాదా! యువజనులు విద్యార్థి దశలో గురువులకు విధేయులై చక్కగా క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతికి వస్తే అది దేశమున కెంత శ్రేయస్కరము, తమకెంత శ్రేయస్కరము! తమ భావి జీవితాని కెంత ప్రయోజనకరము? ఏవిషయంలో రవ్వంత పొట్లు కనిపించితే అల్లరి చేద్దామా అను భావమే విద్యార్థులకు కలుగరాని చెడ్డతంపు. దేశ దురదృష్టమో, ప్రజల అభాగ్య మో నేటి విద్యార్థుల చిత్తవృత్తు లిట్లు విద్వేషము చెందుట అత్యంత సంతాపకరమైన విషయము. పూర్వము సంఘ సంస్కారములేను, స్వరాజ్య సంపాదనలేను, విద్యార్థు లెన్నో విధముల సాయపడి ఉన్నారు. అనాడు వారు తాము కష్టపడ్డారేగాని పరులను రవ్వంత హింసజేసినవారు కారువారు. అట్టి పవిత్ర భావ ప్రేరితులైన విద్యార్థులవల్ల మన నాయకులెన్నో పనులను సాధించగలిగినారు. సంఘ సంస్కరణ కార్యములేను, స్వరాజ్య సంపాదనమేను, తదితర ప్రజాహిత కార్యములేను విద్యార్థి లోకమువల్ల సఫలీకృతమైనవి. మహాత్మాభ్యుదయములను గూడ వారెంతో సహాయపడ్డారు. కాని వారేమనేనా పెద్దలను మించిన పెట్టుకొని వారియందు భక్తిశ్రద్ధలు గలిగి నాకు చెప్పినట్లు చేసినారుగాని తామై చేసినవారుగారు.

కాని నేటి విద్యార్థుల ఆందోళనలు చలనములు చూస్తే, ఈ కాలేజీలు, ఈ ఉన్నతపద్యలు ఎందు కేర్పడినవా అనిపిస్తున్నది. ఇందుపల్ల వారికి రక్షణ లేదు. ఇరవ ప్రజానీకానికి సుఖము లేదు. వెనుక ఒక్కొక్క గురుని సన్నిధిని పదిమంది విద్యార్థులు జేరి తమ అభిమానమైన రుక్కనూ, వ్యాకరణమూ, ఛందనూ, మీమాంసనూ అర్థశాస్త్రమనూ న్యాయమనూ నేర్చుకునేవారు. వారికి గురువులనన అత్యంత భక్తి గౌరవము లుండెడివి. ఆ గురువులకు శిష్యులనన అనుత వాత్సల్య ముండెడిది. ఈనాటి విద్యానిధానములో ఆ గురు శిష్య సంబంధము విచ్ఛిన్నమైనది. వేరాని విద్యార్థులు పంచలాది ఉపాధ్యాయులు. రెక్కలేనన్ని విషయాలూ. ఎవరి త్రోవ వారిదే. ఒక్కొక్క ఉపాధ్యాయుడు వచ్చి ఒక్కొక్కవిషయముబోధించిపోతేచదివినవారు చదవడము.లేని వారుఏమీపాటుపోకపర్యభేదాలో,నర్మభేదాలో,ప్రాంతీయభేదాలు కల్పించుకొని తిరుగుబాటుకు సిద్ధమగు చున్నారు. ఉద్యోగుల కేమి, ఉపాధ్యాయులకేమి, ఉన్నతాధికారులకేమి తప్పుచేసిన వారినైనా దండించే ధైర్యము నశించిపోయినది. తప్పు చేసినవారికి దండన విధించిన అధికారి సుఖముగా యింటికి చేరుతాడన్నమాట పోయింది. అధికారులు కను సన్నలలో దిగువవారు మెలగడ మనుగడిపోయి , దిగువవారి కను సన్నలలో పైవారు మెలగవలసి వస్తున్నది. ఎటుచూచినా ఈ అరాజక పరిస్థితి దేశావర్తక మనడానికి సందేహము లేదు. ఈ అరాజక పరిస్థితివల్ల ప్రజల ప్రాణ, మాన ధనములకు రక్షణ పోయింది. ఏ దౌర్జన్యపరుల దుర్బోధ వల్లనో యువజనుల లేత మనసులు కలుషితములై హింసాత్మకములైన పెడదారుల పోవుచున్నవి. ఈ అపాయమునుండి దేశ ప్రజలు కాపాడబడవలె నంటే నాయకులైనవారు అధికార వాంఛను, పదవీ వ్యామోహమును ఉజ్జగించి, ప్రజలలోనికి వచ్చి ప్రజలలో తామొకరై ధర్మప్రబోధము చేయాలి. అహింసను ఉద్బోధించాలి. బోధించేవారి త్యాగశీలతనుబట్టి, సత్ప్రవర్తననుబట్టి, స్వార్థరాహిత్యమునుబట్టి ప్రజల మహోత్సాహములు పూనిపోతాయి. విద్యాగంధములేని ప్రజానీకమునకై నా మందిని గ్రహించే శక్తి లేకపోలేదు. దయా సత్య శౌచ త్యాగ అహింసా నిరతులుగల నిస్స్వార్థ సేవానిరతులను వారిట్టి పనిగట్టినలరు. వారియందు భక్తితో మెలగగలరు.

శాంతిదళనిర్మాణం అవసరం

ఈ గాంధి శత వార్షిక జయంతి ఉత్సవ సందర్భములు యిట్టి శాంతి దళము లేర్పడి ప్రజానీకములో ప్రబోధము గల్గించుట కనువైన సమయము విద్యార్థి లోకములో యిట్టి శాంతిదళము లేర్పడి ప్రజలను దౌర్జన్య రాహిత్య కార్యక్రమముల యెడను ప్రయోగగానను అంతకంటె మహాద్యోగము లేదు. మహనీయులైనవారి జీవిత వృత్తాంతములు కథలరూపా, ఉపన్యాసములుగా, పాటలుగా పద్యములుగా చెప్పుటకు ప్రచారము సల్పిన ప్రజాదరణము అత్యంత సులభముగా చూరగొనవచ్చును. అందోళన కరమైన అందోళనలు పోవలెనంటే ఇదియే ఉత్తమ మార్గము. మహాత్మా గాంధి జీవితగాథలేమి, ఆయన అనుచరులైన జవహర్‌బాబు, పరిహార్జు గాంధి, మొదలైనవారి జీవితాంశములేమి ఇందుల కెంతయో లోపడగలవు.

పెద్ద పెద్దలు శాంతియుతముగ చక్కగా ఆలోచించి విద్యార్థులతోను, ప్రజా నాయకులతోను దేశ చెందరేగిన భేద భావములను పోగొట్టి అందోళనరహితులైన నేటి అందోళనలను ఆరికట్టుటకు సత్వరము తోడ్పడగలరని ఆశించుచున్నాను.

ఆందోళనకరమైన ఆందోళనలు

శ్రీ మతి కనుపర్తి పరలక్ష్మమ్మ

నేడు దేశములో ఎక్కడ చూచినను ఆందోళనకరమైన ఆందోళనలు కనిపిస్తున్నవి. విద్యార్థులేగాదు, ఉద్యోగులే గాదు, ప్రాంతీయ వాసులేగాదు ఎవరుపట్టినా నేను, నాది, నాకు అన్న స్వార్థపరత్వమే దక్కు మేమ, మనము, మనది అన్న సమైక్య భావమునే సడలిపోయినారు. జనులలో ఈ స్వార్థబుద్ధి ప్రకోపించికొలది ఎప్పుడు గొచరింపని భేదభావములు పొడసూపి ప్రజలను సంకుచిత దృష్టిలు గంపలిగిగా చేస్తున్నవి. సర్కారు జిల్లాలేమిటి? రాయలసీమమిటి? తెలంగాణా యేమిటి? మూడును మూడు భిన్న ప్రాంతాలుగా గణింపబడుటలేకా వచ్చినది. ఏజిల్లాషా ప్రాంతమైన ఈ ఆంధ్రరాష్ట్రములో ఈ భిన్న దృష్టులా తేటంటే అర్థమగుటలేదు. పిరదరు తెనుగువారుకారా, పీరందరి మాతృభాష తెనుగుకాదా? అయినచో ఈభేద దృష్టులేమిటి? హైద్రాబాద్ నైజాం పరిపాలనలో ఉన్నవారు, తక్కిన 11 జిల్లాలు ఇంగ్లీషువారి పాలనలో ఉన్నవారు, నైజాంలో రజాకార్ల ఉద్యమం విజృంభించిన వారు, పోలీసు యాక్షన్ వచ్చి తెలంగాణాను అట్టుడికించినట్లు డికించినవారు తెలంగాణావారు పలన వచ్చిన తొక్కడికి? సర్కారు జిల్లాలకు రాయలసీమ ప్రాంతానికేగదా. అప్పుడు తమరి వెవరు కారనిరి? వాళ్ళు మనము ఒకరే మనవాళ్ళకు కష్టము వచ్చినప్పుడు మనముగాక మరెవ్వరు వారిని ఆదరిస్తారు? అని గదా అందరము అనుకున్నాము. నిజముగా అప్పుడో కోస్తా ఆంధ్రులు రాయలసీమవారును మూపిన ఆదరణాతిశయముల నెల్లనేగదా తా మప్పటి నిక్కువు తొలగించుకొన గలిగిరి. అవసియుమలున్నియు నేడు తెలంగాణావారు మరచిపోయి గొరంత విషయాలను కొండంతలేసి ప్రాంతీయ తత్వాలన్ని తామను తమ సిరి సంపదల నెల్లను కోలుపోవు నట్టుబట్టు ప్రాపులు కల్పించుకొని రక్షణ సంఘాలు స్థాపించుకొని అలజడి చేయడము ఎంత అనుచితమైన విషయమో చెప్పనక్కరలేదు. "అందర మొకటే. అందర మొకటే" అన్నదాము రేడియోలో తప్ప మరెక్కడా వినిపింపక పోవడము దేశ దురదృష్టమనక తప్పదు.

రేపటి పౌరులుగా నేటి విద్యార్థుల బాధ్యత

నేటి విద్యార్థులు రేపటి పౌరులు. ఈ ప్రజాస్వామ్య దేశంలో మందుమందు వారికున్న దేశార్పణ విషయకమైన బాధ్యత బృహత్తరమైనది. అది భారతజాతి అంతా ఒకటే అనుకుంటే గాని నెరవేరనట్టిది. అట్టివారు ఒక్క రాష్ట్రంలోనే ఒక్క భాషకు చెందినవారే మూడు ప్రాంతాలుగా విడదీసుకొని భేదాలు కల్పించుకొని పోరాడడం

మిగతా 6 వ పేజీలో

ఆయుర్వేదంలో భోజనవిధి

శ్రీ చదలవాడ రాజరాజేశ్వరశర్మ

స్నానధ్యానాదులకు పిదప హితమైన ఆహారమును మితముగా భుజించవలయును.

హితాహార గుణము:

ఆహారః శ్రేణః సర్వోణల పృథ్వీహారః
ఆయుస్తేజః సమర్థాహ్మ పృథ్వీత్యోఽ ని
విశేర్థః
(సుశ్రుత సంహిత,
హితమైన ఆహారము తృప్తిని కలిగించునది
మనిషి ఆయువు, తేజస్సు, ఉత్సాహము, బ్రాహ్మణ శక్తి, ఒజస్సు, బలమ్ము— వీనిని వృద్ధి జేయును.

భోజన నియమము:

సాయం ప్రాతర్మనుష్యానాం సమ్యక్ జీర్ణ
వతాం
నాంతరాభోజనం కుర్యాదగ్నిసాదో హ్యతః
(బాల ప్రకాశము)

మనుజులకు రాత్రి మొదటి భాగము నందును, ఉదయమునందును భుజించుట శైద్యశాస్త్ర విహితము. దీనికి మధ్య భుజించుట కూడదు. ఈ నియమము అగ్ని హోత్రమునకు సమమైనది.

ప్రాతర్భోజన కాలము:

యామమాత్రే భోక్తవ్యం యామమధ్యం

నిలంఘయేత్ (బాల ప్రకాశము)

ఉదయమున మొదటి యామము (తొమ్మిది గంటల లోపల) భుజించరాదు, రెండు యామములకు దాటరాదు (పండ్రెండు గంటల వరకు భుజించకుండ నుండరాదు)

రాత్రి భోజనకాలము:

రాత్రౌతు భోజనం కుర్యాత్ప్రథమం
ప్రహరాంతరే (భావప్రకాశము)

రాత్రి యందు భోజనమును మొదటి యామకాలమునందే (తొమ్మిది గంటల లోపల) చేయుటయందు.

ఆహార పరిమాణము:

లఘ్వేన కుక్షేర్ద్వయంతౌ పిపాసాం ప్రపూరయేత్
అక్రమాంశమవశాదీనాం బలవర్ధనమ్ శేషయేత్
(అష్టాంగ హృదయమ్)

కడుపు తొమ్మిది వాటాలుగా రెండు భాగములను అన్నమును మొదలగు ఘనద్రవ్యములతోను, ఒక భాగమును నీరు మొదలు ద్రవ ద్రవ్యములతోను నింపుటకు. మిగిలిన భాగమును వాయువు మొదలగు దోషముల కాశ్రయముగ మిగిల్చి యుండవలయును.

(పైన వివ